# ప్రజల సంక్షేమమే ధ్యేయం



అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్
- నగరంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులు ప్రారంభం

కార్పొరేషన్, అక్టోబర్ 2: కరీంనగర్ ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. నగరంలోని 18, 19, 15, 45వ డివిజన్లలో రూ.133 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు సోమవారం సాయంత్రం ఆయన మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నగర ప్రజల గౌరవం పెరిగేలా నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. భవిష్యత్ తరాలకు గొప్ప నగరాన్ని అందించాలన్నదే లక్ష్యంగా పని చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు కేవలం ఎన్నికల సమయంలోనే వచ్చి కల్లబొల్లి మాటలు చెబుతారని విమర్శించారు. తమపై నమ్మకంతో ప్రజలు గెలిపించారని, వారు కోరుకున్న అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులను నమ్మి అధికారం ఇస్తే తెలంగాణ గుడ్డిదీపం అవుతుందన్నారు. కరీంనగర్ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. మరోసారి గెలిపిస్తే భావితరాల భవిష్యత్ అభ్యున్నతి కోసం నగరాన్ని తీర్చిదిద్దుతామన్నారు. మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, నగరంలో గతంలో ఎప్పుడు లేని విధంగా వేల కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విలీన గ్రామాలను కూడా నగరంతో సమానంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పటికే విలీన గ్రామాల్లో ప్రధాన సమస్యలను పరిష్కరించామని, మిగిలిన వాటిని పరిష్కరించేందుకు నిధులు కేటాయించి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. నగరంలో అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోసారి మంత్రి గంగుల కమలాకర్‌ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వినోద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్‌కు కరీంనగర్‌పై ఉన్న అభిమానంతో అభివృద్ధి పనులకు వేల కోట్లు విడుదల చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి-హరిశంకర్, కార్పొరేటర్లు సుధగోని మాధవీకృష్ణాగౌడ్, ఎదుర్ల రాజశేఖర్, మెండి శ్రీలత-చంద్రశేఖర్, బోనాల శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకుడు అజయ్, ఆయా డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి




స్వశక్తి మహిళలకు రూ. 2 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే వొడితల

- సంక్షేమ పథకాల్లో మహిళలకే పెద్దపీట
- దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆసరా పింఛన్లు
- మహిళల దీవెనలు ప్రభుత్వానికి ఎల్లవేళలా ఉండాలి
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్

ఎల్కతుర్తి, అక్టోబర్ 2: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనతో పాటు ఎల్కతుర్తిలో మండల స్త్రీశక్తి భవనాన్ని సోమవారం ఆయన జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. మహిళా సంఘాల సభ్యులకు రూ. 2 కోట్ల విలువైన రుణ మంజూరు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ అన్ని సంక్షేమ పథకాల్లో మహిళలకే పెద్దపీట వేశారని, మంజూరు చేసే ఏ పథకమైన మహిళల పేరునే ఇస్తారని తెలిపారు. మండలంలో గృహలక్ష్మి పథకం కింద 2160 మంది అర్హులను గుర్తించగా, మొదటి విడుతలో 360 మందికి, మిగతా వారికి రెండో విడుతలో ఆర్థిక సాయం అందిస్తామన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఆసరా పింఛన్లను అందిస్తున్నట్లు వెల్లడించారు. కాగా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మహిళల దీవెనలు కావాలని, తప్పకుండా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేశ్, రైల్వే బోర్డు మెంబర్ స్వామి, రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ పోరెడ్డి రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, సొసైటీ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, ఎంపీడీవో తూర్పాటి సునీత, ఐకేపీ ఏపీఎం రవీందర్, పీఆర్ ఏఈ ప్రణవ్, సర్పంచులు కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, బోయినపల్లి రజిత, చదిరం వసంత, పుట్ట ప్రమీల, కుర్ర సాంబమూర్తి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, వేముల రజినీ, గొర్రె ఆదాం, చెవుల కొమురయ్య, గ్రామైక్య సంఘం మండల అధ్యక్షురాలు స్వర్ణలత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, నాయకులు గొల్లె మహేందర్, పిట్టల మహేందర్, దేవేందర్‌రావు, గుండా ప్రతాప్‌రెడ్డి, లోకిని సూరయ్య, అల్లకొండ రాజు, హింగె శివాజీ, మేకల కోమల, గొడిశాల వినయ్, శ్రీకాంత్‌యాదవ్, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి పథంలో పల్లెలు

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 2: సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రంలోని పల్లెలు ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. కరీంనగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య అధ్యక్షతన సోమవారం స్వచ్ఛతా హీ సేవా, గాంధీ జయంతిని పురస్కరించుకొని మండలంలోని ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి స్థానికంగా ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, గోనె నర్సయ్య, వైస్ ఎంపీపీ వేల్పుల నారాయణ, సర్పంచులు జక్కం నర్సయ్య, భూమయ్య, దబ్బెట రమణారెడ్డి, ఉప్పుల శ్రీధర్, ఊరడి మంజుల, పురుమల్ల శ్రీనివాస్, గాజుల వెంకటమ్మ, దుర్గా, మడికంటి మమత, నందయ్య, బలుసుల శారద, రుద్ర భారతి, కట్ల లక్ష్మి, చామనపల్లి అరుణ, సంతోష, ఎంపీటీసీలు బుర్ర తిరుపతి గౌడ్, చల్ల రామక్క, అంకమల్ల శ్రీనివాస్, సాయిల వినయ్‌సాగర్, ఎల్కపల్లి స్వరూప, దామరపల్లి పుష్ప, గొల్లి రాజ్యలక్ష్మి, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, ఎంపీవో జగన్‌మోహన్‌రెడ్డి, సూపరింటెండెంట్ సంపత్‌కుమార్, నాయకులు సుంకిశాల సంపత్‌రావు, గౌతం రెడ్డి, మంద రాజమల్లు, వేణు, మంద తిరుపతి, అంజిరెడ్డి, చల్ల లింగారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పంచాయతీ, ఉపాధిహామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

# గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి



గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి

- మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట, అక్టోబర్ 2: మహాత్మాగాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆయన జీవితం ఆదర్శనీయమని మండలి విప్, బీఆర్ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. జమ్మికుంట మున్సిపల్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌక్ వద్ద గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండలి విప్ హాజరయ్యారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అహింస ద్వారా దేశానికి స్వాతంత్య్రాన్ని అందించిన మహనీయుల్లో ప్రథముడు మహాత్ముడని, మహనీయులను నిత్యం స్మరించుకోవాలని పేర్కొన్నారు. మహాత్ముడు కలలు కన్న సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్ర ప్రజలందరీ సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్నాకోటి, కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు చందా రాజు, రైస్ మిల్లర్ల సంఘం మాజీ అధ్యక్షుడు భాస్కర్, ఆవోపా రాష్ట్ర నాయకుడు డాక్టర్ ముక్కా రాజేశ్వరయ్య, ఆర్య వైశ్య అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అహింస, శాంతితో ఏదైనా సాధించవచ్చు



గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

- రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్, అక్టోబర్ 2: అహింస, శాంతి మార్గంలో ఏదైనా సాధించవచ్చని, గాంధీ స్ఫూర్తితోనే తెలంగాణ ఏర్పాటు జరిగిందని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని మహాత్మానగర్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ, గాంధీ కలలు కన్న పల్లెల అభివృద్ధిని తెలంగాణ ప్రభుత్వం చేసిందన్నారు. గాంధీ ఆశయాల బాటలో యువత పాటుపడాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కని శ్రీవాణి, ఉపసర్పంచ్ మడుపు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను శాలువాతో సత్కరిస్తున్న రైతు సంఘం సభ్యులు

## రైతు పక్షపాతి కేసీఆర్

చొప్పదండి, అక్టోబర్ 2: ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని, ఆ దిశగా రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. పట్టణంలోని పడమటివాడలో రైతు సంఘ భవన నిర్మాణానికి రూ.10 లక్షల మంజూరయ్యాయి. కాగా, గంగాధర మండలం బూరుగుపల్లిలో సోమవారం ఆయన సంఘం అధ్యక్షుడు గుర్రం మల్లారెడ్డి, సభ్యులకు నిధుల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో అమలవుతున్న రైతు సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. రైతు నాయకుడు కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా, తనను చొప్పదండి ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని కోరారు. కాగా, ఎమ్మెల్యేను రైతుసంఘం సభ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, డైరెక్టర్ కళ్లెం లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్‌రెడ్డి, రైతుసంఘం సభ్యులు గుర్రం భూమారెడ్డి , గుర్రం మల్లారెడ్డి, వెల్మ రాజిరెడ్డి, గుర్రం చంద్రారెడ్డి, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, ఉసికె రాజశేఖర్‌రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, గుర్రం జగన్‌మోహన్‌రెడ్డి, గుర్రం రవీందర్‌రెడ్డి , కళ్లెం సుధాకర్‌రెడ్డి, కరుణాకర్, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

గంగాధర, అక్టోబర్ 2: మండలంలోని ఆచంపల్లి గ్రామానికి చెందిన అక్కెనపెల్లి అరుణ్, గాలిపెల్లి పోచయ్య ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సతీమణి దీవెన సోమవారం పరామర్శించారు. అరుణ్ భార్య మమతకు రూ.25 వేలు, 50 కిలోల బియ్యం, పోచయ్య కుటుంబానికి రూ.5 వేల నగదు అందజేశారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ ఆకుల శ్రీలత-మధుసూదన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, సర్పంచులు కొంకటి శంకర్, జోగు లక్ష్మీరాజం, ఎంపీటీసీ కోలపురం లక్ష్మణ్, నాయకులు రామిడి సురేందర్, కడపల మల్లేశం, కల్వల రాజ్‌కుమార్, రుద్ర రాజేందర్ తదితరులు ఉన్నారు.